## విలేకరులు కావలెను

**తేజ దినపత్రికకు**

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని

మల్యాల, కొడిమ్యాల, బోయినపల్లి ,

చిరుమామిడి, సుల్తానాబాద్

వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని..

ములుగు, భద్రాచలం, వైరా, ఖమ్మం, భూపాలపల్లి, కాటారం, వరంగల్,

మహబూబాద్, పరకాల మండలాలకు విలేకరులు కావలెను

**సెల్ 90006 88122**




# తెలంగాణ తేజ

ప్రాంతీయం

కరీంనగర్ ○ వరంగల్ ○ నిజామాబాద్ ○ ఆదిలాబాద్ ○ ఖమ్మం ○ మెదక్ ○ మహబూబ్‌నగర్ ○ నల్లగొండ

శుక్రవారం 02-05-2025 పేజీలు : 8

Follow :www.telanganateja.com


# ఎల్ఆర్ఎస్‌కు మరో అవకాశం

**జగిత్యాల, మే 1:** రాష్ట్ర ప్రభుత్వం లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుదారుల ప్రయో జనం కోసం ఏప్రిల్ నెలాఖరు వరకు వన్ టైం సెటిల్‌మెంట్ చేసిన వారికి 25 శాతం రాయితీ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. వివిధ కారణాలతో ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకో లేకపోయారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ మూడు రోజుల పాటు గడువు పొడిగించింది. ఈ నెల 3వ తేదీలోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారికి వన్ టైం సెటిల్‌మెంట్ కింద 25 శాతం రాయితీ ప్రకటించింది. ఎఫ్‌టీఎల్, నిషేధించిన సర్వే నంబర్లు మినహా ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ రెగ్యులరైజేషన్ ఫీజు నిర్ణయించారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న దరఖాస్తుదారులు మే 3వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే రిబేటు వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. 25శాతం రాయితీపై అవగాహన కల్పించేందుకు అధికారులు గత నెల 1వ తేదీ నుంచి విస్తృతంగా ప్రచారం జరిపారు. మున్సిపాలిటీల్లో ఎల్ఆర్ఎస్ మేళాలు నిర్వహించారు. ప్లాట్లు, వెంచర్ల యజమానులతో సమావేశమై రాయితీ గురించి వివరించారు. వార్డు ఆఫీసర్లతో ఫోన్లు చేయించారు. దరఖాస్తుదారుల ఫోన్ నంబర్లకు మెసేస్‌లు పంపారు. హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. అయినా ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. కాగా రాయితీ గడువు గత నెల 30వ తేదీతో ముగియడంతో దరఖాస్తుదారుల అభ్యర్థన మేరకు మరో మూడు రోజులు పొడగిస్తూ సర్కారు నిర్ణయం తీసుకుంది.



# ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

## - వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**మహబూబ్‌నగర్,మే1:** ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# హుజురాబాద్‌లో రోడ్డు ప్రమాదాల విషాదం:

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సబ్బని వెంకట్



**తేజ న్యూస్ హుజురాబాద్, మే 1:** హుజురాబాద్ మండలంలో ఇటీవల జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. ఈ దుర్ఘటనల్లో మృతి చెందిన కుటుంబాలను సిర్సపల్లికి చెందిన సామాజికవేత్త, జెన్ ప్యాక్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ఆయన మనోధైర్యాన్ని అందించడమే కాకుండా, వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.సింగపూర్‌లో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న రాకేష్ తల్లి మరణించిన విషయం తెలుసుకున్న సబ్బని వెంకట్, వారి స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా, హైదరాబాద్‌లో స్విగ్గి డెలివరీ చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోర్నపల్లికి చెందిన జీవన్ కుమార్ కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించారు.ఇటీవల జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాజేందర్‌ను సైతం సబ్బని వెంకట్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, ధైర్యం చెప్పారు. హుజురాబాద్‌లో జరిగిన వేరే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రతాపవాడకు చెందిన యువకుడి తల్లిదండ్రులను స్వయంగా కలిసి ఓదార్చారు. ఆ కుటుంబాలకు విద్యా లేదా వైద్యపరమైన అవసరాలు ఏమైనా ఉంటే తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సబ్బని వెంకట్ విలేకరులతో మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఇలాంటి విషాద సమయంలో ప్రతి ఒక్కరూ బాధితులకు అండగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.కాగా, అంతకుముందు సబ్బని వెంకట్ పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కార్మికులను ఘనంగా సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప



**తెలంగాణ తేజ మే – 01పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లా కేంద్రంలో మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ పెద్దపల్లి లోని స్త్రీలు, పురుషులు కార్మికుల సేవలను గుర్తు చేసుకొని వారిని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ ఘనంగా సన్మానించి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు లేనిదే ఏది సాధ్యం కాదని మార్కెట్ యార్డ్ కు వచ్చిన రైతులకు వీరి సేవలు ఎంతో ఉపయోగకరమని వారిని ప్రశంసలతో కొనియాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ మనోహర్ కార్యదర్శి, మెంబర్లు మహేందర్, శ్రీనివాస్, పెద్ద రాజేశం మరియు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ తీర్మానం ప్రజలకు ఆశ



**తెలంగాణా తేజ న్యూస్ మే 1**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం ు జన గణనతో పాటు కులాల వారీగా గణన చేపట్టాలని ు స్వాగతిస్తూ ఈరోజు కొత్త బస్టాండ్ లో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.మోడీ తీర్మానం ప్రజలకు ఆశ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రధానిగారికి ధన్యవాదాలు తెలియజేశారు.నాయకులు మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణనను చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా సమగ్ర కులగణనను అమలు చేయబోతున్న మోడీ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నెల్లి శ్రీనివాస్, కొలిపాక తిరుపతి, మునిపాల అశోక్, సైదాపూర్ బూత్ అధ్యక్షులు నిర్ల సతీష్, ఈరాల శ్రీనివాస్, లక్ష్మన్నపల్లి బూత్ అధ్యక్షులు సంతోస్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.నిర్ల సతీష్ మాట్లాడుతూ,"మోడీ తీసుకున్న కుల గణన నిర్ణయం సామాజిక న్యాయం సాధించేందుకు కీలకంగా మారుతుంది. ఇది అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి దిశగా దారితీస్తుంది," అని చెప్పారు."తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది. ప్రజల పరిస్థితిని తెలుసుకోవాలంటే కుల గణన తప్పనిసరి. దీనిని దేశవ్యాప్తంగా మోడీ గారు అమలు చేయాలనేది ప్రజల ఆకాంక్ష," అన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు

# ప్రత్యేక అభినందనలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**తెలంగాణ తేజ మే – 01పెద్దపల్లి ప్రతినిధి** : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇటీవల ఫలితాలు పొందిన మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల, మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల ఇంటర్, పదవ తరగతి, విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. మంథని లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిందని, అత్యుత్తమ మార్కులు సాధించిన ఎం అజయ్ కుమార్ 573, ఆర్ అభినవ్ 566, ఆర్ కౌశిక్ భార్గవ్ 563, పి చందు 561, డి శివచరణ్ తేజ 558 మార్కులు విద్యార్థులకు, ఫలితాలు రావడానికి కష్టపడ్డ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మంథని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు 96 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. జె శ్రీనివాస్ %ఫీజా% 983 మార్కులు, జె సంతోష్ 963 అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంథని లో ఉన్న బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 93 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని, మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంథని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్, మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అస్మా జబీన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జి.రావు ట్రస్ట్ అర్హత పరీక్షకు బారి స్పందన



**తెలంగాణ తేజ వేములవాడ టౌన్ 1 మే 2025**
ఈ రోజు సిరిసిల్లలో రంగినేని మోహన్ రావు చారిటబుల్ ట్రస్ట్ అవరాణలో ఆర్.జి.రావు ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీ బొంత దామోదర్ గారు మరియు బొంత నర్సింగ రావు ఇతర ట్రస్ట్ సభ్యుల ఆదేశాల మేరకు వారు నిర్వహిస్తున్న ట్రస్ట్ కాలేజీ లో ఉచిత రెండు సంవత్సరాలు ఇంటర్ తో పాటు ఐఐటీ శిక్షణ కొరకు అడ్మిషన్ అర్హత పరీక్ష కు 500 మంది విద్యార్థులు హాజరయ్యారు.మొదటి బ్యాచ్ లో 10 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారు అని కాలేజీ ఇంచార్జి దినేష్ గారు తెలిపారు. వారు మాట్లాడుతూ ట్రస్ట్ పరీక్ష లో అర్హత సాధించిన వారికి వారి ఆర్థిక పరిస్థితి లు చూసి వారికి 2 సంవత్సరాల పాటు ఉచిత విద్యను అందిస్తాము అని తెలిపారు.ఈ రోజు జరిగిన కార్యక్రమంలో రంగినేని ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు గారు, ఆర్.జి.రావు ట్రస్ట్ మేనేజర్ రాజేష్, ట్రస్ట్ కాలేజీ ఇంచార్జి దినేష్, అధ్యాపకులు సాలవుద్దీన్, శంకర్, విష్ణు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీ చీర్లవంచ గ్రామంలో ప్రపంచ కార్మిక 139 వ మేడే కార్యక్రమం



**తెలంగాణ తేజ వేములవాడ టౌన్ 1 మే 2025**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ చీర్లవంచ గ్రామంలో ప్రపంచ కార్మిక 139 వ మేడే కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామపంచాయతీ ఏఐటీసీ జిల్లా కన్వీనర్ దుండపల్లి రవీందర్ వేములవాడ అర్బన్ మండల వైస్ ప్రెసిడెంట్ ఈశ్వరి దేవయ్య వేములవాడ గ్రామపంచాయతీ మండల కార్యదర్శి గుడిగందుల రమేష్ కురుమగున్నయా దుంద్రపల్లి లక్ష్మీనారాయణ కాంసాని రాజనర్సు కాముసాని నాగరాజు కంసాని వెంకటేశ్వర్లు చిట్యాల రాజయ్య మాన్వాడ పరమేష్ ఆలుగొండ ఎల్లయ్య అట్లాగే భవన నిర్మాణ కార్మిక నాయకులు మెతుకు లచ్చయ్య మానువాడ పరశురాములు గొంటి అంజయ్య ఈ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవన్‌కు సన్మానం

### శాలువాతో ఘనంగా సన్మానించిన న్యాయవాదులు



తెలంగాణ తేజ వేములవాడ టౌన్ 1 మే 2025
పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను అత్యధికంగా 585 మార్కులు సాధించిన వేములవాడ బార్ అసోసియేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కనికరపు శ్రీనివాస్ కుమారుడు కనికరపు జీవన్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ హాల్లో న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, నాగుల సత్యనారాయణ, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, కముటం అంజయ్య, గోగికారి శ్రీనివాస్, పెంట రాజు, నక్క దివాకర్, బొజ్జ నరేష్, గుజ్జే మనోహర్ తదితరులున్నారు.

# 139వ మేడే ఉత్సవ ర్యాలీ ఏఐటిసి జెండా ఆవిష్కరణ

**పెగడపెల్లి మే 1 తెలంగాణ తేజ న్యూస్**
ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంతో పాటు కీచులాటపల్లి ఎల్లాపూర్ రాజారాం పల్లి లో ఏ ఐ టి సి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగాయి మండల కేంద్రంలో ఏఐటిసి ఆధ్వర్యంలో 139వ మే డే ఉత్సవ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించరు అనంతరం భూమేశ్వర్ ఏ ఐ టి యు సి జండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ 1886లో చికాగోలో హే మార్కెట్లో యాజ మాన్యం కార్మికులకు మధ్యల పోరాటంలో కార్మికులు రక్తం చిందించారని అమరవీరుల స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు చికాగో అమరవీరుల స్ఫూర్తితో పని గంటలు తగ్గించాలని కార్మికులు సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధించుకున్న 8 గంటల రద్దు చేసే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయని సమాన పనికి సమాన వేతనం చట్టం అమలు చేయాలని బోనస్ యాక్టర్లను తొలగించి ఉద్యోగ భద్రత దెబ్బతీసే విధంగా టైం బాండ్ ఎంప్లాయిమెంట్ విధానాన్ని అమలు చేయబో తుందని అన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చారు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేశారని అన్నారు అసంఘటిత కార్మిక రంగంలోని కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని కార్మికులకు పని భద్రత కల్పించాలని పిఎఫ్ ఈపీఎఫ్ గ్రాంట్ ఇవ్వాలని కార్మికుల హక్కులను పోరాడి



సాధించుకోవాలని అన్నారు మధ్య భారతంలో ఆదివాసి బిడ్డలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులతో ఒప్పందం చేసుకొని అడవి సంపదను దోచుపెట్టడానికే అడవి హక్కుల ఉల్లంఘన చేస్తూ గ్రామపంచాయతీలో తీర్మానాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం 70 లక్షల కోట్ల టన్నుల సున్నపురాయి గ్రానైట్ బొగ్గు నిక్షేపాలు29 రకాల మైనింగ్ లను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి ఆదివాసి బిడ్డలను అకారణంగా మిలిటరీ సైన్యం చేత చంపిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా అడవి సంపదను కాపాడాలని ఇలాగే ఒంటెద్దు పోకడతో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజల నుండి తిరుగుబాటు ఎదురవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లారపు నరసయ్య ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్ బొమ్మెన శంకర్ బొమ్మన బాబు సిగిరి రాజ్ కుమార్ ఆత్మకూరి రాజేశం మేక చంద్రయ్య రొట్ల స్వామి తోట గంగాధర్ పటేల్ లింగంపల్లి కొమురయ్య మచ్చ అంజయ్య ఇరుగురాల ప్రభాకర్ మల్లారపు శ్రీనివాస్ ఇరుగురాల కళ్యాణ్ సుంకె ప్రకాష్ సి పెల్లి రాజేశం శుద్దపల్లి ఆంజనేయులు రొట్ల లచ్చయ్య దీకొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల శ్రమకి తగ్గ గౌరవం ఇచ్చే రోజే మేడే

### తాజా మాజీ సర్పంచ్ బోయిన పల్లి నర్సింగ రావు

**తెలంగాణ తేజ, బెజ్జంకి మే 1**
సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామ హమాలీ సంఘం కార్మికులతో తాజా మాజీ సర్పంచ్ కలిసి 139 వ మే డే సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ హమాలి కార్మికు లకు, శ్రామిక వర్గానికి మే డే శు భాకాంక్షలు తెలిపారు. కొన్ని యాజమాన్యాలు కార్మికులకు మధ్య గల విపరీతమైన పోరాటాలతో కార్మికుల రక్తం చిందించారని ఆ యొక్క అమర వీరుల



స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవం జరుపు కుంటున్నామని గుర్తు చేస్తూ,దోపిడీకి వ్యతిరేకంగా సమసమాజ నిర్మాణం కోసం , ఆర్థిక అసమానతలు రాజ్య స్థాపన కోసం కార్మిక వర్గం ఐక్యం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు సొల్లు ప్రభాకర్,ఎంబరి సతీష్, నల్లగొండ నర్సయ్య, మల్లేష్, వెంకటస్వామి, రామచంద్రం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన చల్మెడ



**తెలంగాణ తేజ వేములవాడ టౌన్ 1 మే 2025**
కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన తుమ్మల మహేశ్-సరోజన గారి కుమార్తె శృతి వివాహం స్వామితో గురువారం జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సింగిల్ విండో ఛైర్మన్ ఐండ నర్సయ్య, రామ్మోహన్ రావు, రాఘవరెడ్డి, చంద్రయ్య గౌడ్, కదిరే శ్రీనివాస్, ప్రతాప రెడ్డి, దొంతరవేణి శ్రీనివాస్, బిట్ల బాబు, తిరుపతి, ప్రవీణ్, రాములు నాయక్, శివతేజ తదితరులు ఉన్నారు.

## ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించిన - అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు

**రామగిరి తెలంగాణ తేజ :01**



ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు ఏప్రిల్ నెలలో నిర్దేశించిన 0.16 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.13 లక్షల టన్నులు అనగా 84 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగంలో చేరుతున్న వారు సంబధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ తేజ, బెజ్జంకి మే 1**



సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వడ్లూరు గ్రామానికి చెందిన పులి నరసయ్య గౌడ్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించి,వారి కుటుంబానికి మనోధర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ జెల్లా ప్రభాకర్, డైరెక్టర్ అలవాల కోటి, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ పులి సంతోష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కట్ట కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు పులి రమేష్, కుక్కల రాములు, చెక్కిళ్ల తిరుపతి, బెజ్జంకి అనిల్, పులి సందీప్, గాండ్ల రమణ, బిగుల మనోజ్, కుమ్మరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికలు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలి

## ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని





**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 01 మే,**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాలిపల్లి లో ఈ నెల 2వ. తారికు శుక్రవారం నుండి ఈతరం యువజన సంఘం గాలిపల్లి వారి ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్నీ గాలిపల్లి తో పాటు పరిసర గ్రామాల బాల బాలికలు వినియోగి ంచుకో వాలని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మేకల పావని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి శిక్షణ శిబిరం ఉదయం సాయంత్రం వేళలలో వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు,తో పాటు గ్రామంలోని సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు. మే 2 నుండి మే 31 వరకు మా ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించు కోవడం సంతోషంగా ఉందని విద్యార్థులకు గ్రామస్థుల సహకారంతో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఈ తరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవికారి నరేష్, ఎంద్ర సాయిగణేష్అన్ రామ్ తెలిపారు ఇట్టి కార్యక్రమంలో హెచ్.ఎం. మేకల పావని తో పాటు కోచ్ సాన బాబు సీనియర్ క్రీడాకారులు గ్రామస్థులు బాల బాలికలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన

# - ఆర్.జి-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు



**రామగిరి తెలంగాణ తేజ :02**
ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 5.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.09 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 43.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 37.76 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 88 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.46 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఏప్రిల్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.00 లక్షల టన్నులు అనగా 100 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.09 లక్షల టన్నులు అనగా 76 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగింద న్నారు .అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకు ంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగుల ందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వేసవి కాల ఉష్ణోగ్రతలనకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# హుజూరాబాద్ డిపోలో ఘనంగా 139వ మేడే వేడుకలు, నూతన జేఏసీ ఎన్నిక



**తేజ న్యూస్ హుజూరాబాద్, మే 1:**
హుజూరాబాద్ డిపోలో 139వ మేడే కార్మిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు హుజూరాబాద్ డిపో నూతన జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్ఆర్టీసీ టీఎం యూకు చెందిన టి.ఎస్. సింగ్ చైర్మన్గా, ఈయూకు చెందిన జి. శ్రీనివాస్ వైస్ చైర్మన్గా, టీఎంయూకు చెందిన ఎస్. కిషోర్ కన్వీనర్గా ఎన్నికయ్యారు. బీకేయూకు చెందిన వి. ప్రభాకర్, ఎస్డబ్ల్యూఎఫ్కు చెందిన జి. రమేష్, ఎస్డబ్ల్యూఎఫ్కు చెందిన వి. రాములు, టీఎంయూకు చెందిన సిహెచ్. రమేష్ కో-కన్వీనర్లుగా బాధ్యతలు చేపట్టనున్నారు.అంతేకాకుండా, ఎం. రవీందర్, ఏవి. రాజాం, కే. ఆంజనేయులు, సిహెచ్. సారయ్య, వి. భద్రయ్య, పి.ఎల్. రావు, టి. శ్రీనివాస్, కేసి. పని, పి. రజిత, ఎన్. సురేఖ, వనిజా రెడ్డి, ఆర్. వసంత, హెచ్. సునీత, పి. స్రవంతి, జి. శ్రీనివాస్, సమ్మిరెడ్డి, వి. శ్రీనివాస్, ఎస్. ఐలయ్య, ఎస్. సంపత్, పి. సమరెడ్డి, డి. ఐలయ్య, కె. ప్రభాకర్, వైయస్. బాబు, టి. మహేష్, ఎస్. సంధ్య, బి. వేణు, లలిత, సుమలత తదితరులను సలహాదారులుగా ఎన్నుకు న్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ టి.ఎస్. సింగ్ మాట్లాడుతూ, ఎంతోమంది కార్మికుల పోరాట ఫలితంగానే నేడు కార్మిక హక్కులు, పని గంటలు సాధించుకున్నామని గుర్తు చేశారు. తెలంగాణ ఆర్టీసీలో ఈ నెల 7న జరగబోయే కార్మిక సమస్యల సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు. కార్మిక సమస్యలు పరిష్కరించాలని నినదిస్తూ, "బస్ కదలదు ఇకపై.. సిద్ధం సిద్ధం సమ్మెకు సిద్ధం" అంటూ కార్మికులంతా ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ సమావేశం కార్మికుల ఐక్యతను చాటి చెప్పారు

# మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

**సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ సుప్రీం తీర్పును అమలు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్**



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ)01 మే**

మేడే సందర్భంగా వెంకట్రావు పల్లె గ్రామం (అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) ఆధ్వర్యంలో గ్రామంలో డిజే ఎర్ర జెండా పతలతో ఘనంగా ర్యాలీ తీశారు ఏఐటియూసి జెండాను పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు మంద అశోక్, సిఐటియూ జెండాను అమాలి సంఘం అధ్యక్షులు చొప్పరీ చిరంజీవి ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం కార్మికులను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ మే 1 అంటే ' మేడే' దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. చాలా దేశాల్లో మేడేని సెలవు దినంగా పాటిస్తారు ఈ కార్మిక దినోత్సవం ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో సంఘటనకు ముడి పెట్టలేం కానీ 1886 లో షికాగోలోని హే మార్కెట్లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని అన్నారు మే 1 అంటే " మేడే "దీన్ని అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని లాయల్టీ డే 'గా వ్యవహరిస్తున్నారు కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినాదిస్తూ 1886, మే 1 న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు దానికి మద్దతుగా నాలుగు రోజుల తర్వాత షికాగోలోని హే మార్కెట్లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు ఆ ప్రదర్శన ఉధృతంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పులు కొందరు కార్మికులు చనిపోయారు ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనే ప్రదేశంలో కార్మికుల ఉద్యమాలు నిరసన ప్రదర్శనలు చోటుచేసు న్నాయి మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని వారందరికీ ఉద్యోగం భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ హస్పిటల్ కాంట్రాక్ట్ ఏజెన్సిలను రద్దు చేసి కార్మికులను నేరుగా ప్రభుత్వమే తీసుకొని రెగ్యులర్ గా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం 7 కోట్ల కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత తగిన వేతనాలతో జీవిస్తున్నారనీ మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడుతున్నారనీ వ్యక్తం చేశారు రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సమాన పనికి సమాన వేతనం' అనే సుప్రీం తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు చివరికి కార్మికులు జీవించ దానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధిక పని గంటలు నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు పరిశ్రమల మూసివేత కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోడ్స్ పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరై జేషన్, ప్రభుత్వ హాస్పటల్లో ఏజెన్సలను రద్దు చేసి ప్రభుత్వమే కార్మికులను రిక్రుట్ మెంట్ చేసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రతకై, జీవించడానికి సరిపడే వేతనాలు, పెన్షన్ పెంపు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోసం మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమాలీ సంఘం నాయకులు కుమ్మరవేని రఘుపతి, బాల గౌడ్, తడకపెల్లి భూమయ్య, యాదగిరి గౌడ్,మంద లింగం సొల్లు కనుకయ్య శ్రీను బాలకిషన్,అబ్బుసని రవి,పర్షరాములు, ప్రకాష్ ఎఐ టియుసి, సి ఐ టీ యు, నాయకులు,యువత పాల్గొన్నారు

# తుమ్మనపల్లి ముద్దు బిడ్డ డాక్టర్ పట్టా పొందిన వేళ ఘనంగా సన్మానించిన అంబేద్కర్ యూత్.



**తేజ న్యూస్ హుజూరాబాద్, మే 1:**

తుమ్మనపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి అరుణ్ కుమార్ ఎం, బి, బి, ఎస్, పట్టా పొందిన సందర్భంగా ఆయనను తుమ్మనపల్లి అంబేద్కర్ యూత్ ఘనంగా సన్మానించింది. నిరుపేద కుటుంబానికి చెందిన మిడిదొడ్డి లింగయ్య, పుష్ప దంపతుల రెండవ కుమారుడైన అరుణ్ కుమార్ తన పట్టుదలతో వైద్య విద్యను పూర్తి చేసి గ్రామానికి తొలి ఎం బి బి ఎస్ డాక్టర్గా నిలిచారు. ఈ సందర్భంగా తుమ్మనపల్లి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మిడిదొడ్డి రమేష్, గౌరవ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు పాల్గొని డాక్టర్ అరుణ్ కుమార్ను అభినందించారు. సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకున్న అరుణ్ కుమార్ మరికొందరికి ఆదర్శంగా నిలవాలని వారు. ఆకాంక్షించారు . ఈ కార్య క్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మిడిదొడ్డి సురేష్ ( మిల్క్)మిడిదొడ్డి విజయ్, మిడిదొడ్డి శ్రీనివాస్, రొంటాల సృజన్ కుమార్, మిడిదొడ్డి మహేందర్, మిడిదొడ్డి రాజేష్, మిడిదొడ్డి రాజు సుధాకర్, ఆరెపెల్లి పవన్, మిడిదొడ్డి కొమురయ్య, సురేష్, అరుణ్, శంకర్ తదితరులు పాల్గొన్నా రు. డాక్టర్ అరుణ్ కుమార్కు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రూప్-1,గ్రూప్-3 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి కృషి చేసిన అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ లకు ప్రసంశ పత్రాలు అందజేత ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 01మే,**

సిరిసిల్ల జిల్లాలో గ్రూప్-1,గ్రూప్-3 2024 పరీక్షలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నోడల్ అధికారి అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణలకు అప్పటి (TGPSC) చైర్మన్ మహేందర్ రెడ్డి ఐపీఎస్, ప్రశంస పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్ అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ లను అభినందించి వారికి ప్రశంస పత్రాలను అందజేసి భవిష్యత్తులో కూడా సమర్థవంతంగా విధులను నిర్వహించాలని కోరారు

# కళాకారులకు డప్పులు అందజేసిన తుమ్మనపల్లి శ్రీనివాసరావు

**తేజ (తిమ్మాపూర్ మే01):-**

డప్పు వాయిద్యాలు వాయించే డప్పు కళాకారులకు డప్పులు అందజేసిన తుమ్మనపల్లి శ్రీనివాసరావు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశానుసారం గురువారం నుస్తులాపూర్ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఎస్సీ డప్పు కళాకారులకు డప్పులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండారి రమేష్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, నుస్తులాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు



# మే డే సందర్భంగా తిమ్మాపూర్‌లో బైక్ ర్యాలీ



**తేజ (తిమ్మాపూర్ మే 01):-**
ప్రపంచ కార్మిక దినోత్సవం 139 మే డే సందర్భంగా తిమ్మాపూర్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించిన అనంతరం రచ్చబండ నుంచి గ్రామ వీధుల్లో మీదుగా హైవే తహశీల్దార్ ఆఫీస్, పోలీసు స్టేషన్ నుండి సుభాష్ నగర్ మీదుగా హనుమాన్ టెంపుల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాతంగి శంకర్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ప్రతి కార్మికుడు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల పై పని భారం మోపుతుందని అన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని దానికి నిరసనగా మే 20 న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో నాయకులు అడిచర్ల వెంకటేష్, పైడిపల్లి సంపత్ , ఇఘ్జగిరి తిరుపతి,కోతి నాగరాజు,వేనేంక కూమార్, పైడిపల్లి అంజయ్య,మీస సంపత్,దుండే హన్మయ్య, గడ్డి రాజయ్య,చిలూకురి స్వామి, పైడిపల్లి భూమయ్య, మామిడి వెంకటయ్య, తక్కిటి దేవేందర్ రెడ్డి,చెలాగానీ సది,సాయిల్ల నర్సయ్య,కోంరయ్య,మీస శ్రీనివాస్, మాతంగి రాయమల్లు, మాతంగి రాజయ్య, బింగి సది,బరిగెల మల్లయ్య, నాయిని కొమురయ్య,పైడిపల్లి స్వామి ,యాంసాని రాయమల్లు,పైడిపల్లి బూచ్చయ్య,వేనేంక మహేష ,పైడిపెల్లి రాజు, కనకం లత,పర్లపెల్లి అయిలయ్య,తూడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గంబీర్ పూర్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా అస రాజు ఎన్నిక

**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతన ఎన్నికలు నిర్వహించారు.ఈ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా అస రాజు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మ్యాదరి నర్సింలు,క్యాషియర్ గా బైండ్ల బాలరాజు ను,కార్యదర్శిగా నిరటి నర్సింలు,గౌరవ సభ్యులు జక్కుల రాజు చిన్న, మ్యాదరి కిషన్, నిరటి రాజు లు ఉన్నారు. సలహాదారులు ఎడమైన లక్ష్మీనారాయణ, కరికే రాములు, మ్యాదరి స్వామి,మ్యాదరి రమేష్, నిరటి బాబు, కరికే నరేష్ లు ఉన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు అస రాజు మాట్లాడుతూ..నా పై విశ్వసంతో ఈ బాధ్యత నాకు ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.నిరంతరం సంఘం సభ్యులకు అందుబాటులో ఉంటాను. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజలకు మరింత చేరువ

**సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు**

**నుస్తులాపూర్ లో ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి**





**తేజ (తిమ్మాపూర్ మే 01) :-**
ప్రజాజీవితంలో కొనసాగుతున్నంత వరకూ ప్రజలకు సేవకు పాటుపడుతూనే ఉంటానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజల చెంతకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలనే తలంపుతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సేవకు పునరంకితమవుతానని ప్రజా సేవ చేయమని ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, వారి సేవలోనే తరిస్తానని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక ముందు ఉండబోదన్నారు. వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళతామని, అధికారుల సమక్షంలోని వారి సమస్య తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల దుస్థితి పై ఓ యువకుడు, చావుబతుకుల్లో ఉన్న తండ్రిని బతికించుకునేందుకు ఎల్వోసీ ఇప్పించమని ఓ తనయుడు పంపించిన మెస్సేజీలే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపకల్పనకు ప్రేరణ నిచ్చాయని కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమస్యల సత్వర పరిష్కారానికి సాంకేతికతను జోడిస్తామని ఆయన చెప్పారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి అక్కడే సమస్యలు పరిష్కరించడం గొప్ప కార్యమని పేర్కొన్నారు. వినూత్నమైన ఈ కార్యక్రమం ద్వారా 90శాతం మేరకు సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల మధ్యనే సమస్యలు పరిష్కరిస్తున్నందున ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి అవకాశాలు మెండుగా ఉన్న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఇతర ఎమ్మెల్యేలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి యాప్ లో ద్వారా నమోదైన ప్రతి సమస్యపై స్పందిస్తూ పక్కాగా వాటి పరిష్కారానికి పాటుపడతామన్నారు. యాప్ ద్వారా నమోదైన సమస్యలను కేటగిరి వారీగా విభజించి పరిష్కరిస్తామన్నారు. ప్రజల మధ్యనే ఉంటూ వారి కోసం సదా పని చేస్తూనే ఉంటామని అమె పేర్కొన్నారు. గతంలో గడప గడపకు కవ్వంపల్లి, పల్లె పల్లెకు కవ్వంపల్లి కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రజలకు చేరువగా, ఇతర పార్టీల వారు తమ కార్యక్రమాలను అనుసరిస్తూ వేరే పేర్లతో ప్రజల ముందుకు వెళ్లారని, ఇప్పుడు కూడా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని కూడా ఆదర్శంగా తీసుకుని అనుకరించే అవకాశం లేకపోలేదని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రారంభ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. అధికారుల బృందంలో తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, గృహనిర్మాణశాఖ డీఈ గంగాధర్, పంచాయతీ రాజ్ డీఈఈ మంజులత భార్గవి, ఏఈ సురేందర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక,మండల పంచాయతీ అధికారి సురేందర్, ఏపీవో రాజు, డెప్యూటీ తహసీల్దార్ రాకేశ్,పశువైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ కార్తీక్, ఏవోలు సురేందర్ తదితరులు ఉన్నారు.తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, మానకొ ండూర్, బెజ్జంకి ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరి ఓదెల యాదవ్ పులి కృష్ణ, ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పొన్నాల చిరంజీవి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కొత్త తిరుప తిరెడ్డి, పోలు రాము, రమేశ్, మాచర్ల అంజయ్య, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, కనకం అశోక్, మడుపు ప్రేమ్ కుమార్, మాడ తిరుపతిరెడ్డి, సాయిరి దేవయ్య,నాంపల్లి తిరుపతి, మొలంగూరు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గ ప్రయోజనాలను నష్టపెట్టే
# నల్ల చట్టాలను రద్దు చేయాలి

**వామపక్ష నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, బొల్లం అశోక్‌ల డిమాండ్**



**తొర్రూరు. మే 1 (తేజ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వర్గ ప్రయోజనాలను నష్టపెట్టే నల్ల చట్టాలను రద్దు చేయాలని మేడే సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు బొల్లం అశోక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజు 139వ మే డే సందర్భంగా తొర్రూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంలో సిపిఐ ,సిపిఎం, సిఐటియు, ఏఐటియుసి, మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు .వివిధ కూడళ్లలో ఎర్రజెండాలు ఆవిష్కరించి, కార్మికులు పెద్ద ఎత్తున గాంధీ సెంటర్ నుండి, బస్టాండ్ మీదుగా, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు ఊరేగింపు నిర్వహించారు. మండలంలోని కంటా, అమ్మపురం ఖానాపురం గుర్తురు కపూర్య తండా గోపాల గిరి గ్రామాలలో జెండాల ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష నాయకులైన తమ్మెర విశ్వేశ్వ రరావు, బొల్లం అశోక్, ఎండి యాకూబ్, ఓమ బిక్షపతి ,బందు మహేందర్, జమ్ముల శ్రీను, గణపురం లక్ష్మణ్, సోమిరెడ్డి లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వాపక్ష భావజాలాన్ని తుడిచిపెట్టడం కోసం, ప్రయత్నాలు చేస్తూనే, అందులో భాగంగా మూడు లేబర్ కోర్టు చట్టాలను తీసుకొని వచ్చి, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నేలరాసే ప్రయత్నాలు చేస్తున్నది. దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే 8 గంటల పని దినాన్ని తుడిచి పెట్టాలని ,ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో 12 గంటల పని దినాలను, మతోన్మాద బీజేపీ ప్రభుత్వాలు తీసుకొని వస్తున్నాయి. అంతేకాకుండా కార్మిక వర్గాన్ని నష్టపెట్టే చట్టాలను తీసుకొని వచ్చి, కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసి ,నయా పెట్టుబడిదారీ వ్యవస్థను తీసుకు రావడం కోసం తన ప్రయత్నాలు చేస్తున్న విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇటువంటి చట్టాలను రద్దు చేయడం కోసం దేశవాపిత సమ్మెను ఈ నెల 20వ తారీకు నాడు కార్మిక సంఘాలు భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం తలవగ్గి ప్రమాదకరమైన కార్మిక వర్గ ప్రయోజనాల నష్టపరిచే నల్ల చట్టాలను రద్దు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటరెడ్డి, మార్గ సాంబయ్య, తాళ్ల వెంకన్న,బోరా స్వామి, ధరావత్ యాకన్న, తిమ్మిడి రవి, మంగళపల్లి మల్లయ్య, వెంకన్న, ఎల్లయ్య, పెయింటర్ యూనియన్ నాయకులు మహేందర్ మహేష్ నాగరాజు, మార్బుల్ యూనియన్ నాయకులు పండిత్ శర్మ, హమాలీలు దయాకర్, ఎల్లయ్య, దొమ్మటి సోమయ్య, ఉమా గాని యాకయ్య, జితేందర్, నజీర్, అమీర్, ఏకాంతం, సివిల్ సప్లై హమాలీలు, వెలిసాల ప్రభాకర్ పల్లె సైదులు బజార్ హమాలీలు, వీరన్న,వెంకన్న, దూదయ్య యాకయ్య, బిక్షపతి, యాకయ్య, భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిక్షపతి, శ్యామ్, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్లకు మతిభ్రమించింది

**- దేశానికి ఆదర్శంగా సిద్దిపేటను తీర్చిదిద్దాం**



**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**
మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధిమున్సిపల్‌లో అవినీతి జరిగినట్టు నిరూపిస్తే చైర్మన్ పదవి నుంచి తప్పుకోడానికి సిద్ధం మున్సిపల్ కు నిధులు విడుదల చేయకపోతే ప్రభుత్వంపై పోరాటానికి మీరు సిద్ధమా? సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ సవాల్సిద్దిపేట: సిద్దిపేట కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు. గురువారం రాత్రి సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి జరిగిందన్నారు. సిద్దిపేట అభివృద్ధిని చూసేందుకు దేశం నలువైపుల నుంచి వివిధ రాష్ట్రాల అధికారులు ఇక్కడ అభివృద్ధి చూసి ప్రశంసించారని గుర్తు చేశారు. మున్సిపల్ లో అవినీతి జరిగిందని కాంగ్రెస్ అనడం హాస్యాస్పదమన్నారు. అవినీతి జరిగినట్టు నిరూపిస్తే మా పార్టీ చైర్మన్ పదవి తప్పుకోవడానికైనా సిద్ధమన్నారు. మున్సిపల్ కు నిధులు మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా కాంగ్రెస్ కౌన్సిలర్లు మీ ప్రభుత్వంపై పోరాటం చేసి, నిధులు తెచ్చే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల పట్టణంలోని ఏడో వార్డులో స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్ తో కలిసి చైర్మన్, వైస్ చైర్మన్లు అభివృద్ధి పనులను ప్రారంభించారన్నారని అన్నారు.నిన్న మున్సిపల్ కార్యాలయంలో 5గంటలకు జరిగిన రివ్యూ మీటింగ్ కు మాత్రమే మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారన్నారు. సర్వసభ్య సమావేశం మున్సిపల్ ఎజెండాతో మధ్యాహ్నం 2 గంటల నుంచి నాలుగు గంటలకు పూర్తయిందని చెప్పారు. మున్సిపల్ ఎజెండా అంశాలు ప్రజా అవసరాలను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సిద్ధం చేశామన్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా అధికారులు తప్పులు చేస్తే ఉన్నతాధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలను ఎప్పుడు అగౌరవ పరచరని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, కెమ్మసారం ప్రవీణ్, కలకుంట్ల మల్లికార్జున్, మోయిజ్, నాగరాజు రెడ్డి సాయి కుమార్, తాడూరి సాయి ఈశ్వర్, బ్రహ్మం, వినోద్ గౌడ్, నాగరాజు, రాజు లు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

**తెలంగాణ తేజ( మే 01 ధర్మారం ప్రతినిధి) :**
ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మేడేను పురస్కరించుకొని ధర్మారం మండలంలో కార్మిక వర్గాలు వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా



ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో ఇటీవలే ధర్మారం వ్యవసాయ మార్కెట్ లో ప్రమాదవశాత్తు లారీ పైనుండి కింద పడి మృతి చెందిన హమాలి కార్మికుడు మెడవేణి రాజేశం ఆత్మ కు శాంతి కలగాలని రెండు నిమిషాల మౌనం పాటించి అనంతరం మేడే వేడుకలను ప్రారంభించారు. హమాలి సంఘం కార్మికులు, రైతు సమస్యల సాధన సమితి సంఘం నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, గ్రామ ప్రజల సమన్వయంతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు .అనంతరం CITU జెండాను హమాలి కార్మిక సంఘం అధ్యక్షుడు ఎలిగేటి గంగయ్య ఆవిష్కరించగా, ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మిక సోదరులను ఉద్దేశించి రైతు సమస్యల సాధన సమితి నాయకుడు గొట్టే లింగయ్య ప్రసంగిస్తూ రాజ్యాంగంలో కల్పించబడిన చట్టాలు మానవ హక్కులు ,సౌకర్యాల రక్షణ కోసం సమరశీల ఐక్యత పోరాటాలు నిర్మించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కొరకు న్యాయమైన సిద్ధాంతాన్ని శ్రామిక వర్గానికి తెలియపరచి చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## బెల్లం జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

**రామగిరి తెలంగాణ తేజ :03**
రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని ఐఎన్టియుసి ఆఫీసు నందు జరిగిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ బెల్లం జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరు నిరుపేద



కుటుంబాలకు తొట్ల తిరుపతి యాదవ్ చేతుల మీదుగా సరుకులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్ర రావు, మండల అధ్యక్షులు రొడ్డ బాపు,టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లె రామ్మూర్తి ,సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్, సత్రం సమ్మయ్య, మంగయ్య తదితరులు పాల్గొన్నారు

## మేడే జెండా ఆవిష్కరించిన జి వి రామకృష్ణారావు



**తేజ (మానకొండూర్ మే 01):-**
మానకొండూర్ మండలం సదాశివపల్లి వద్ద మేడే (ప్రపంచ కార్మికుల దినోత్సవం) సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు ఈ కార్యక్రమంలో వీటితోపాటు బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకులు రాఘవులు, మల్లేశం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కముటం సంపత్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలికలను సత్కరించిన ఎమ్మెల్యే దంపతులు

### ఒక్కొక్కరికి ఐదేసి వేలు అందజేత



**తేజ (తిమ్మాపూర్ మే 01):-**
టెన్త్ లో అత్యధిక మార్కులు సాధించిన మానకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీబా పూలే గురుకుల పాఠశాల బాలికలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వీట్లు తినిపించి శాలువాలతో సత్కరించారు. అత్యధిక మార్కులు సాధించిన ఎస్.చందన(580 మార్కులు), ఈ.సుప్రియ (571), ఎ.అలేఖ్య(568), ఈ. హర్షిత (566), కె.హర్షిత (566), కె.మాన్విత (563)లు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, డాక్టర్ అనురాధ వారిని అభినందించారు. అంతే కాకుండా ఈ సందర్భంగా ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున నగదు బహుమతి అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఏకాగ్రత, పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు న్నారు. ఇష్టంగా చదివితే కష్టమనిపించదని, చదువుల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభిలషించారు.
ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఆర్సీఏ ఎం.అంజలి, ప్రిన్సిపాల్ జె.లావణ్య, ఉపాధ్యాయులు సిహెచ్ సునిత, ఆర్ మమత, ఎ.ఉమామహేశ్వరి, ఆర్ కృష్ణవేణి, జి.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సంచార చేపల వాహాణం కోసం జిల్లా మత్స్య శాఖ దరఖాస్తులకు ఆహ్వానం

### జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 01మే** నీలి విప్లవం 2018-19 పథకం లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో "ఇందిరా మహిళా శక్తి" పథకం క్రింద 2 స్వయం సహాయక గ్రూపు మహిళలకు (మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్లు) సంచార చేపల వహణం కోసం 60% సబ్సిడీ పై మంజూరు కాబడిన విలబ్దిదారుని ఎంపిక చేయుటకు జిల్లా కలెక్టర్, రాజన్న సిరిసిల్ల ఆదేశానుసారం తేది 02.05.2025 నుండి 09.05.2025 వరకు జిల్లా మత్స్యశాఖ అధికారి, రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయము నందు,40% లబ్దిదారుని వాటా చెల్లించగల ఔత్సాహిక స్వయం సహాయక గ్రూపుల మహిళలు తమ దరఖాస్తును జిల్లా మత్స్యశాఖ అధికారి రాజన్న సిరిసిల్ల కార్యాలయంలో సమర్పించ వలసిందిగా తెలిపారు ఆసక్తి కలిగి, 40% లబ్దిదారుని వాటా చెల్లించగల ఔత్సాహిక స్వయం సహాయక గ్రూపుల మహిళలు జిల్లా మత్స్యశాఖ అధికారి,రాజన్న సిరిసిల్ల కార్యాలయం నందు నేరుగా లేదా పోస్టు ద్వారా సమర్పించవలిసిందిగా ప్రకటనలో జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య తెలిపారు దరఖాస్తులు సమర్పించవలసిన చిరునామాజిల్లా మత్స్యశాఖ అధికారి, రాజన్న సిరిసిల్ల 8 మొదటి అంతస్తుజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, రాజన్న సిరిసిల్ల పిన్ కోడ్ 503 001మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 9491651263 తెలిపారు

## కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కొప్పుల



**తెలంగాణ తేజ ( మే 01 ధర్మారం ప్రతినిధి)** ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మేడే ను పురస్కరించుకుని కార్మిక , కర్షక సోదరులకు మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ జీవుల కష్టానికి గుర్తింపును తెచ్చిన రోజు మేడే అని కార్మికుల హక్కులను వారి శ్రమను ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు.కార్మికుల అభివృద్ధే దేశ అభివృద్ధి అని తెలిపారు.కార్మిక వర్గాల వీరోచిత పోరాటంతో 14 గంటలు ఉన్న పని దినాన్ని 8 గంటలకు సాదించుకున్నారని కొనియాడారు.

## తిమ్మాపూర్‌లో ఘనంగా మేడే వేడుకలు

### - ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్న కార్మికులు



**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**
సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో 139 వ మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హమాలీ ( సీఐటీయూ) సంఘం అధ్యక్షులు ఉషి కనకరాజు తోటి కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ రామవరం మాధవి చంద్ర శేఖర హాజరై కొబ్బరికాయలు కొట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 చికాగో నగరంలో పోరాడి హక్కుల సాధించిన రోజు మేడే ప్రపంచ వ్యాప్తంగా గొప్పగా జరుపుకుంటున్న కార్మిక దినోత్సవం అని తెలిపారు. కార్మికవర్గం అనేక సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి,కార్మిక వ్యతిరేక, 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందనీ,వీటివలన కార్మికుల హక్కులను పూర్తిగా హరించి వేస్తున్నదని విమర్శించారు ."మే"డే స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటల పని విదనాన్ని చట్టబద్ధం చేస్తు సామాజిక భద్రత లేకుండా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను సైతం కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తూ కార్మిక వర్గాన్ని తిరిగి బానిసత్వంలోకి తీసుకెళ్తుందన్నారు. దేశంలోని సహజ వనరులను,ప్రభుత్వ ఆస్తులను బడా పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తుందన్నారు. రాజ్యాంగంపై పెద్దఎత్తున దాడి జరుగుతోందనీ,కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందనీ విమర్శించారు. శాశ్వత ఉపాధి కోల్పోతున్నారనీ అన్నారు. కార్యక్ర మంలోఇర్కోటి చంద్రం, దానబోయిన నరసయ్య, ఇర్కోటి నర్సింలు, మండల తిరుపతి, మండల కిష్టయ్య, రాజు ఎంపల్లి రాజు, చింతల సత్తయ్య, తదితరులు ఉన్నారు